## యోగా శిబిరాన్ని వినియోగించుకోవాలి

ఇంద్రవెల్లి, అక్టోబర్19 : ఈ నెల 22 నుంచి మూడురోజుల పాటు హెల్ప్ వీల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే యోగా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ వ్యవస్థాపకుడు కాంబ్లే అతీశ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలకేంద్రంలోని జడ్పీ పాఠశాల ఆవరణలో యోగా శిక్షణ శిబిరం ఉంటుందని, ప్రతిఒక్కరూ గంట సేపు యోగా చేయాలని కోరారు. శిబిరానికి వయస్సుతో సంబంధం లేకుండా ఎవరైనా రావచ్చని ఆయన కోరారు.

## నేడు హస్నాపూర్‌లో పారాయణం

ఉట్నూర్, అక్టోబర్ 19 : మండలంలోని హస్నాపూర్ గ్రామంలో గల శ్రీ మాతా దుర్గాదేవి మండపంలో ఈ నెల 20న హరి భక్త పారాయణం ముక్తతాయనాత్మలి నిర్వహించ నున్నట్లు గోర్ యువసేనా సభ్యుడు విక్రం నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాత్రి 8:30 గంటల నుంచి ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

## కుంకుమార్చన పూజలు


బోథ్ : కౌఠ (బీ)లో పూజలు చేస్తున్న మహిళలు

బోథ్, అక్టోబర్ 19 : మండలకేంద్రంతో పాటు కౌఠ (బీ), కన్గుట్ట, ధన్నూర్ (బీ), కుచ్లాపూర్, పొచ్చెర గ్రామాల్లోని మహిళలు మంగళహారతులతో మండపాల వద్దకు తరలివచ్చారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య అమ్మవారికి కుంకుమార్చన పూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల దుర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మవారికి బోనాలు


నేరడిగొండ : కుమారిలో బోనాలతో వెళ్తున్న మహిళలు

నేరడిగొండ, అక్టోబర్ 19 : మండలంలోని కుమారి గ్రామంలో కొలువైన దుర్గామాత అమ్మవారికి గ్రామ మహిళలు గురువారం బోనాలు సమర్పించారు. ముందుగా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపు నిర్వహిస్తూ మంగళహారతులతో ముందుకు నడుస్తూ బోనాలకు స్వాగతం పలికారు. అనంతరం మండపానికి చేరుకొని బోనాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. పాడిపంటలు, పిల్ల పాపలు చల్లంగా ఉండాలని వేడుకున్నారు.

## భీంపూర్ మండలంలో..

భీంపూర్, అక్టోబర్ 19 : మండలకేంద్రంతో పాటు కరంజి (టీ), అంతర్గాం, పిప్పల్‌కోటి, నిపాని తదితర గ్రామాల్లో దేవీ నవరాత్రులు వైభవంగా సాగుతున్నాయి. కరంజి(టీ)లో మహిళా మండలి వారి దుర్గాదేవి మండపం ఆవరణలో గురువారం మహిళలు కుంకుమార్చన చేశారు. కాగా భీంపూర్ ఎస్ఐ లాల్‌సింగ్‌నాయక్ తన సిబ్బందితో కలిసి గ్రామాలకు వెళ్లి మండపాల నిర్వాహకులకు సూచనలు చేశారు.


భీంపూర్ : కరంజిలో కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు




తాంసిలో కొనసాగుతున్న డ్రైనేజీ పనులు

← జామిడి రోడ్డు వద్ద నిర్మించిన బీటీ రోడ్డు బ్రిడ్జి

# చూడచక్కని పల్లెలు

- గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం
- ఎస్డీఎఫ్ నిధులతో పనులు

తాంసి, అక్టోబర్ 19 : రోడ్ల వెంబడి చెత్తాచెదారం.. ఎక్కడపడితే అక్కడ అపరిశుభ్రత.. నిత్యం ప్రబలే అంటువ్యాధులు.. డ్రైనేజీల్లో మురుగునీరు నిల్వ, గ్రామీణ ప్రాంతాల్లోకి రావాలంటే ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి ఇదంతా గతం. అయితే స్వరాష్ట్రంలో పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక దృష్టిసారించిన ప్రభుత్వం పరిపాలనా సౌలభ్యానికై ఊరుకో పంచాయతీ భవనాన్ని, వార్డుల్లో అంతర్గత సీసీ రోడ్లు, గ్రామానికో ట్రాక్టర్, రోడ్ల వెంబడి ఆహ్లాదాన్ని ఇచ్చే నాటిన పచ్చనిమొక్కలు ప్రస్తుతం ఏపుగా పెరగగా ఆహ్లాదకర వాతావరణం నెలకొన్నది.

### అన్నిగ్రామాల్లో సీసీ రోడ్లు..

బీఆర్ఎస్ సర్కారు ప్రత్యేక చొరవతో పాటు నిధులు కేటాయించి అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించింది. గతంలో వర్షం వస్తే గుంతలు, బురదమయంగా ఉన్న రోడ్లు ప్రస్తుతం ప్రత్యేక అభివృద్ధి నిధులతో సీసీ, బీటీ రోడ్లుగా మారడంతో గ్రామీణ ప్రాంతాల రూపురేఖలే మారిపోయాయి. మురుగుకాలువల నిర్మాణంతో వీధులన్నీ శుభ్రంగా కనిపిస్తున్నాయి.

### వెలుగుతున్న ప్రభుత్వ పాఠశాలలు

'మనఊరు-మనబడి' పేరిట రాష్ట్ర ప్రభుత్వం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ప్రత్యేక నిధులు కేటాయించి మరమ్మతులతో పాటు కొత్తవి నిర్మించి విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించింది. మండలంలోని కప్పర్ల ఉన్నత పాఠశాలల్లో పచ్చని చెట్ల నడుమ అందమైన బోరింగ్ ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. అలాగే పలు గ్రామాల్లో కమ్యూనిటీ హాల్స్, సీసీ రోడ్లు, ఆరోగ్య ఉప కేంద్రాలు, బీటీ రోడ్లు, అంతర్గత రోడ్లలో నిర్మాణంతో పల్లెల్లో సకల సౌకర్యాలు కల్పిస్తుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


తాంసి మండలకేంద్రంలో నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డు


అంబుగాం గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్డు

## అభివృద్ధి, సంక్షేమానికే పట్టం కట్టండి


నేరడిగొండ : బోందిడిలో బీఆర్ఎస్‌కు జై కొడుతున్న వృద్ధుడు


తలమడుగు: ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నేరడిగొండ, అక్టోబర్ 19 : తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు పట్టం కట్టాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సాబ్లే నానక్‌సింగ్ తెలిపారు. మండలంలోని బోందిడి, దర్భ, దర్భతండా గ్రామాల్లో గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వచ్చాకే గిరిజన తండాలు, గూడేలు అభివృద్ధికి నోచుకున్నాయన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సయ్యద్ జహీర్, గాదె శంకర్, నాయకులు సర్పంచ్ విశాల్‌కుమార్, ఉప సర్పంచ్ ఫయాజ్, నాయకులు సుజిల్, శ్రీనివాస్‌రెడ్డి, మదన్‌సింగ్, భూషణ్, రాజేశ్వర్, ప్రదీప్, ప్రతాప్‌సింగ్, జనార్దన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఉండం గ్రామంలో ప్రచారం ..

తలమడుగు, అక్టోబర్ 19 : మండలంలోని ఉండం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు గురువారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు మ్యానిఫెస్టోలో ప్రకటించిన పలు పథకాలను ఓటర్లకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. సర్పంచ్ కంది పో చ్చుబాయి, నర్సింహులు, బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తో ట వెంకటేశ్, నాయకులు ముడుపు కేదారేశ్వర్ రెడ్డి, అభిరాం రె డ్డి, కాటిపెల్లి శ్రీనివాస్ రెడ్డి, శార్థ స్వామి, వెల్మ నారాయణ రెడ్డి, మహేశ్ దేశ్‌ముఖ్, అసం రవీందర్, జువ్వక నర్సిం తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత శుభ్రత పాటించాలి

ఇచ్చోడ, అక్టోబర్ 19 : ప్రతిఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించాలని డాక్టర్ బీ నరేశ్ అన్నారు. మండలంలోని గెర్జం గ్రామంలోని అంగన్‌వాడీ 1, 2లో ఆర్‌బీఎస్‌కే వైద్య శిబిరాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు వైద్య పరీక్షలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నా రు. తీవ్రమైన రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారని డీఈఐసీ ఆదిలాబాద్‌కు సిఫార్సు చేశారు. కార్యక్రమంలో అరుణ్, రోజా, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.


విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ నరేశ్